"మధురమైన పిల్లలూ - అంతర్ముఖులుగా అయి స్మృతి అభ్యాసము చేయండి, చెక్ చేసుకోండి - ఆత్మాభిమానులుగా మరియు పరమాత్మాభిమానులుగా ఎంత సమయం ఉంటున్నాము"

ప్రశ్న:- ఏ పిల్లలైతే ఏకాంతములోకి వెళ్ళి ఆత్మాభిమానులుగా అయ్యే అభ్యాసము చేస్తారో, వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- 1) వారి నోటి నుండి ఎప్పుడూ తప్పుడు మాటలు వెలువడవు. 2) పరస్పరం సోదరులపై ఎంతో ప్రేమ ఉంటుంది. సదా క్షీరఖండము (పాలు, పంచదార) వలె ఉంటారు 3) వారి ధారణ చాలా బాగా ఉంటుంది. వారి ద్వారా ఎటువంటి వికర్మలూ జరుగవు 4) వారి దృష్టి చాలా మధురముగా ఉంటుంది. ఎప్పుడూ దేహాభిమానం రాదు. 5) వారు ఎవరికీ దుఃఖమును ఇవ్వరు.

ఓం శాంతి. ఆత్మిక పిల్లలకు తండ్రి అర్థం చేయిస్తున్నారు. కేవలం ఆత్మ అని అన్నట్లయితే అందులో నుండి జీవం అనేది లేనట్లవుతుంది. అందుకే ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి అర్థం చేయిస్తున్నారు - స్వయాన్ని ఆత్మగా భావించాలి. ఆత్మలమైన మనకు తండ్రి నుండి ఈ జ్ఞానం లభిస్తుంది. పిల్లలు దేహీ-అభిమానులుగా ఉండాలి. తండ్రి పిల్లలను తీసుకువెళ్ళేందుకే వచ్చారు. సత్యయుగములో మీరు ఆత్మాభిమానులుగా అవుతారు కానీ పరమాత్మాభిమానులుగా ఉండరు. ఇక్కడ మీరు ఆత్మాభిమానులుగా కూడా అవుతారు, అలాగే పరమాత్మాభిమానులుగా కూడా అనగా మేము తండ్రి సంతానము అని భావించేవారిగా కూడా అవుతారు. ఇక్కడకు మరియు అక్కడకు ఎంతో తేడా ఉంది. ఇక్కడ చదువు ఉంది, అక్కడ చదువు అనే విషయమేదీ ఉండదు. ఇక్కడ ప్రతి ఒక్కరూ స్వయాన్ని ఆత్మగా భావిస్తారు మరియు బాబా మనల్ని చదివిస్తున్నారు అని భావిస్తారు, ఈ నిశ్చయంలో ఉంటూ చదువుకున్నట్లయితే ధారణ చాలా బాగా జరుగుతుంది. ఆత్మాభిమానులుగా అవుతూ ఉంటారు. ఈ అవస్థలో స్థితులయ్యే గమ్యము చాలా ఉన్నతమైనది. ఇది వినడానికి చాలా సహజమనిపిస్తుంది. మేము ఏ విధంగా స్వయాన్నీ ఆత్మగా భావిస్తూ మరియు ఇతరులను కూడా ఆత్మగా భావిస్తూ మాట్లాడుతాము అన్న అనుభవమునే పిల్లలు వినిపించాలి. తండ్రి అంటారు, నేను ఈ శరీరములో ఉన్నా కానీ వాస్తవానికి ఇదే నా యథార్థమైన అభ్యాసము. నేను పిల్లలను ఆత్మలుగానే భావిస్తాను. ఆత్మలనే చదివిస్తాను. భక్తి మార్గములో కూడా ఆత్మ పాత్రను అభినయిస్తూ వచ్చింది. పాత్రను అభినయిస్తూ, అభినయిస్తూ పతితముగా అయ్యింది. ఇప్పుడు మళ్ళీ ఆత్మ పవిత్రముగా అవ్వాలి. ఎప్పటివరకైతే బాబాను పరమాత్మగా భావించి స్మృతి చేయరో అప్పటివరకూ పవిత్రముగా ఎలా అవ్వగలరు? ఇందులో పిల్లలు చాలా అంతర్ముఖులుగా అయి స్మృతి అభ్యాసమును చేయాలి. జ్ఞానము సహజమైనది. ఇకపోతే, ఆత్మలమైన మేము చదువుతున్నాము, బాబా మమ్మల్ని చదివిస్తున్నారు అన్న నిశ్చయము పక్కాగా ఉండాలి, తద్వారా ధారణ కూడా జరుగుతుంది మరియు ఎటువంటి వికర్మలూ జరుగవు. ఈ సమయంలో మన ద్వారా ఎటువంటి వికర్మలూ జరుగవని కాదు, వికర్మాజీతులుగా అంతిమంలో అవుతారు. సోదర దృష్టి చాలా మధురముగా ఉంటుంది. అందులో ఎప్పుడూ దేహాభిమానం రాదు. బాబా జ్ఞానము చాలా లోతైనది అని పిల్లలు భావిస్తారు. ఒకవేళ ఉన్నతోన్నతముగా అవ్వాలనుకుంటే ఈ అభ్యాసమును బాగా చేయవలసి ఉంటుంది. ఈ విషయంపై దీర్ఘంగా ఆలోచించాల్సి ఉంటుంది. అంతర్ముఖులుగా అయ్యేందుకు ఏకాంతము కూడా కావాలి. ఇక్కడ లభించినటువంటి ఏకాంతము ఇంట్లో, వ్యాపార, వ్యవహారాలలో లభించదు. ఇక్కడ మీరు ఈ అభ్యాసమును చాలా బాగా చేయవచ్చు. ఆత్మనే చూడవలసి ఉంటుంది. స్వయాన్ని కూడా ఆత్మగా భావించాలి. ఈ అభ్యాసమును ఇక్కడ చేయడం ద్వారా ఇది ఒక అలవాటుగా అయిపోతుంది. ఆ తర్వాత, ఎంతవరకూ ఆత్మాభిమానిగా అయ్యాను అని మీ చార్టును కూడా పెట్టుకోవాలి. ఆత్మకే మనము వినిపిస్తాము. ఆత్మతోనే మాట్లాడుతాము. ఈ అభ్యాసం చాలా బాగా కావాలి. ఈ విషయం నిజమే కదా అని పిల్లలు భావిస్తూ ఉండవచ్చు. దేహాభిమానం తొలగిపోవాలి మరియు మనం ఆత్మాభిమానులుగా అయిపోవాలి, ధారణ చేస్తూ మరియు చేయిస్తూ ఉండాలి. బాగా ప్రయత్నించి స్వయాన్ని ఆత్మగా భావిస్తూ బాబాను స్మృతి చేయాలి - ఈ చార్ట్ చాలా గుహ్యమైనది. బాబా విచార సాగర మంథనము చేయడానికి దినప్రతిదినమూ ఏ సబ్జెక్టులనైతే ఇస్తున్నారో, అవి చాలా పెద్ద గుహ్యమైన పాయింట్లు అని గొప్ప, గొప్ప మహారథులు కూడా భావిస్తూ ఉంటారు. అలా అభ్యాసం చేస్తే ఇక ఎప్పుడూ నోటి నుండి తప్పుడు మాటలు వెలువడవు. పరస్పరం సోదరుల మధ్య చాలా ప్రేమ ఏర్పడుతుంది. మనమంతా ఈశ్వరుని సంతానము. బాబా మహిమను గురించైతే మీకు తెలుసు. శ్రీకృష్ణుని మహిమ వేరు. వారిని సర్వగుణ సంపన్నుడు అని అంటారు. కానీ శ్రీకృష్ణుని వద్దకు గుణాలు ఎక్కడి నుండి వచ్చాయి? అతని మహిమ వేరు,

అయినా జ్ఞాన సాగరుడైన తండ్రి ద్వారానే సర్వగుణ సంపన్నుడుగా అయ్యారు కదా. కావున స్వయాన్ని బాగా చెక్ చేసుకోవాలి, అడుగడుగులోనూ పూర్తి లెక్కను చూడాలి. వ్యాపారస్థులు తమ రోజంతటి లెక్కాపత్రాన్ని రాత్రివేళ సంభాళిస్తారు. మీది కూడా వ్యాపారమే కదా. రాత్రివేళ చెక్ చేసుకోవాలి - నేను అందరినీ సోదరులుగా భావిస్తూ మాట్లాడానా? ఎవరికీ దుఃఖమునైతే ఇవ్వలేదు కదా? ఎందుకంటే, సోదరులమైన మనమంతా క్షీరసాగరము వైపుకు వెళ్తున్నామని మీకు తెలుసు. ఇది విషయసాగరము. మీరు ఇప్పుడు రావణ రాజ్యంలోనూ లేరు, అలాగే రామరాజ్యంలోనూ లేరు. మీరు మధ్యలో ఉన్నారు. కావున స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయాలి. ఎంతవరకు నాకు ఆ సోదర దృష్టి అవస్థ నిలిచి ఉంది అని చూసుకోవాలి. ఆత్మలమైన మనందరమూ పరస్పరం సోదరులము, మనం ఈ శరీరము ద్వారా పాత్రను అభినయిస్తాము. ఆత్మ అవినాశీ, శరీరము వినాశీ, మనము 84 జన్మల పాత్రను అభినయించాము. ఇప్పుడు తండ్రి వచ్చారు, నన్నొక్కరినే స్మృతి చేయండి, స్వయాన్ని ఆత్మగా భావించండి అని చెప్తున్నారు. ఆత్మగా భావించడం ద్వారా సోదరులుగా అవుతారు. ఈ విషయాన్ని తండ్రియే అర్థం చేయిస్తారు. తండ్రికి తప్ప ఇంకెవ్వరికీ ఈ పాత్ర లేదు. ప్రేరణ మొదలైన విషయాలేవీ లేవు. ఏ విధంగా టీచర్ కూర్చొని అర్థం చేయిస్తారో, అలా తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తారు. ఇది ఆలోచించవలసిన విషయం. ఇందులో సమయాన్ని కూడా ఇవ్వవలసి ఉంటుంది. తండ్రి వ్యాపారాలు మొదలైనవి కూడా చేసుకోమన్నారు కానీ స్మృతియాత్ర కూడా తప్పనిసరి. దీని కొరకు కూడా సమయాన్ని కేటాయించాలి. సేవలు కూడా అందరివీ వేర్వేరుగా ఉన్నాయి. కొందరు ఎంతో సమయాన్ని కేటాయించగలరు. ఇక్కడ ఈ విధంగా బాబాను స్మృతి చేయవలసి ఉంటుందని, పరస్పరం ఒకరినొకరు సోదరులుగా భావించవలసి ఉంటుందని మ్యాగజిన్ లో కూడా యుక్తిగా వ్రాయాలి.

తండ్రి వచ్చి ఆత్మలందరినీ చదివిస్తారు. ఆత్మలో దైవీ గుణాల సంస్కారాలు ఇప్పుడు నిండనున్నాయి. భారత్ యొక్క ప్రాచీన యోగము ఏమిటి అని మనుష్యులు అడుగుతారు. మీరు అర్థం చేయించవచ్చు కానీ మీరు ఇప్పుడు చాలా కొద్దిమందే ఉన్నారు. మీ పేరు అంతగా వెలువడలేదు. ఈశ్వరుడు యోగాన్ని నేర్పిస్తారు. తప్పకుండా వారి పిల్లలు కూడా ఉంటారు. ఇది ఎవ్వరికీ తెలియదని వారికి కూడా తెలిసి ఉంటుంది. నిరాకారుడైన తండ్రి ఏ విధముగా వచ్చి చదివిస్తారు అనేది వారు స్వయంగా వచ్చి అర్థం చేయిస్తారు. నేను కల్పకల్పము సంగమయుగములో వచ్చి - నేను ఈ విధంగా వస్తాను అని స్వయమే తెలియజేస్తాను. నేను ఎవరి తనువులోకి వస్తాను, ఇందులో తికమకపడవలసిన విషయమేదీ లేదు. ఇది తయారై-తయారుచేయబడిన డ్రామా. నేను ఒక్కరిలోకే వస్తాను. ప్రజాపిత బ్రహ్మ ద్వారా స్థాపన. అతను మొట్టమొదటి ముద్దుబిడ్డగా అవుతారు. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపిస్తారు. మళ్ళీ వారే మొదటి నెంబరులోకి వస్తారు. ఈ చిత్రంలోని వివరణ చాలా బాగుంది. బ్రహ్మయే విష్ణువుగా, విష్ణువే బ్రహ్మగా ఎలా అవుతారు అనేది ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. అర్థం చేయించే యుక్తి కావాలి. బాబా ఏ విధంగా దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తున్నారు, ఈ చక్రం ఎలా తిరుగుతుంది అనేది ఇప్పుడు మీకు తెలుసు, ఈ విషయాల గురించి ఇంకెవ్వరూ తెలుసుకోలేరు. బాబా అంటున్నారు - ఈ విధంగా యుక్తిగా వ్రాయండి. యథార్థమైన యోగాన్ని ఎవరు నేర్పించగలరు? అన్నది తెలిసినట్లయితే ఇక మీ వద్దకు లెక్కలేనంతమంది వచ్చేస్తారు. ఆ తర్వాత ఇన్ని పెద్ద-పెద్ద ఆశ్రమాలు ఏవైతే ఉన్నాయో, అవన్నీ కదిలిపోవడం మొదలవుతుంది. ఇది చివరిలో జరుగనున్నది, అప్పుడు - భక్తి మార్గపు సంస్థలు ఎన్నో ఉన్నాయి, జ్ఞాన మార్గపు సంస్థ ఒక్కటి కూడా లేదు అని ఆశ్చర్యపోతారు. అప్పుడే మీ విజయం జరుగుతుంది. ప్రతి 5,000 సంవత్సరాల తర్వాత తండ్రి వస్తారని కూడా మీకు తెలుసు. తండ్రి ద్వారా మీరు నేర్చుకుంటున్నారు, ఇతరులకూ నేర్పిస్తారు. ఇతరులకు ఏ విధంగా వ్రాసి అర్థం చేయించాలి - ఆ యుక్తులన్నీ కల్పకల్పమూ వెలువడుతాయి, తద్వారా అనేకులకు తెలుస్తుంది. తండ్రి తప్ప ఏక ధర్మ స్థాపనను ఇంకెవ్వరూ చేయలేరు. అటువైపు రావణుడు ఉన్నాడని, ఇటువైపు రాముడు ఉన్నాడని మీకు తెలుసు. రావణునిపై మీరు విజయాన్ని పొందుతారు. వారంతా రావణ సాంప్రదాయులు. ఈశ్వరీయ సాంప్రదాయులైన మీరు చాలా కొద్దిమందే ఉన్నారు. భక్తి యొక్క షో ఎంతగా ఉంది. ఎక్కడెక్కడైతే నీరు ఉంటుందో, అక్కడ మేళా జరుగుతుంది. ఎంత ఖర్చు పెడతారు. ఎంతమంది మునిగిపోతూ మరణిస్తారు. ఇక్కడ అటువంటి విషయమేదీ లేదు. అయినా కానీ తండ్రి అంటారు - ఆశ్చర్యవంతులై నన్ను గుర్తిస్తారు, వింటారు, అందరికీ వినిపిస్తారు, పవిత్రంగా ఉంటారు అయినా కానీ అహో మాయ, నీ ద్వారా ఓడిపోతారు. కల్పకల్పమూ ఈ విధంగా జరుగుతుంది. ఓడిపోయేవారు కూడా ఉంటారు. ఇక్కడ మాయతో యుద్ధం ఉంది. మాయ ప్రభావం కూడా ఉంది. భక్తి కదలవలసిందే. అర్ధకల్పం మీరు ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు, మళ్ళీ రావణ రాజ్యం నుండి భక్తి ప్రారంభమవుతుంది. వాటి గుర్తులు కూడా ఉన్నాయి. వికారాలలోకి వెళ్తే మరి ఇక దేవతలుగా ఉండనట్లే. ఏ విధంగా వికారులుగా అవుతారు అనేది ప్రపంచంలో ఎవరికీ తెలియదు. శాస్త్రాలలో వామ మార్గంలోకి వెళ్ళారు అని వ్రాసారు, కానీ ఎప్పుడు వెళ్ళారు అన్నది అర్థం చేసుకోరు. ఈ విషయాలన్నీ బాగా అర్థం చేసుకోవలసినవి

మరియు అర్థం చేయించవలసినవి. ఇది కూడా ఎప్పుడైతే నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారో, అప్పుడే అర్థం చేసుకోగలుగుతారు. వారికి ఆకర్షణ కలుగుతుంది, ఇటువంటి తండ్రితో మమ్మల్ని కలిపించండి అని అంటారు. కానీ మొదట చూడండి - ఇంటికి వెళ్ళిన తర్వాత కూడా ఆ నషా ఉంటుందా, నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటున్నారా? బాబా స్మృతి వారిని సతాయించాలి, ఉత్తరాలు వ్రాస్తూ ఉండాలి - మీరు మా సత్యమైన బాబా, మీ నుండి ఉన్నతమైన వారసత్వం లభిస్తుంది, మిమ్మల్ని కలుసుకోకుండా మేము ఉండలేము. నిశ్చితార్థం తర్వాత కలుసుకోవడం జరుగుతుంది. నిశ్చితార్థం తర్వాత తపిస్తారు. మన అనంతమైన తండ్రి - శిక్షకుడు, ప్రియుడు మరియు సర్వస్వము అని మీకు తెలుసు. మిగిలినవారందరి నుండి దుఃఖము లభించింది, అందుకు బదులుగా బాబా సుఖాన్ని ఇస్తారు. అక్కడ కూడా అందరూ సుఖాన్ని ఇస్తారు. ఈ సమయంలో మీరు సుఖ సంబంధములో బంధింపబడుతున్నారు.

ఇది పురుషోత్తములుగా తయారయ్యే పురుషోత్తమ యుగము. ముఖ్యమైన విషయము - స్వయాన్ని ఆత్మగా భావించాలి, తండ్రిని ప్రేమగా స్మృతి చేయాలి. స్మృతితో సంతోషపు పాదరసము పైకి ఎక్కుతుంది. మనం అందరికన్నా ఎక్కువ భక్తి చేసాము, ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నాము, ఇప్పుడు బాబా వచ్చారు తిరిగి తీసుకువెళ్ళడానికి, కావున తప్పకుండా పవిత్రముగా అవ్వాలి, దైవీ గుణాలను ధారణ చేయాలి. లెక్క చూసుకోవాలి - రోజంతటిలో ఎంతమందికి బాబా పరిచయాన్ని ఇచ్చాను? బాబా పరిచయము ఇవ్వకుండా సుఖము కలుగదు, తపిస్తూ ఉంటారు. యజ్ఞములో ఎన్నో విఘ్నాలు కూడా వస్తాయి, దెబ్బలు తింటారు. ఇలా పవిత్రతా విషయం ఉన్న సత్సంగము ఇంకేదీ లేదు. ఇక్కడ మీరు పవిత్రులుగా అయితే అసురులు విఘ్నాలను కలిగిస్తారు. పావనులుగా అయి ఇంటికి వెళ్ళాలి. సంస్కారాలను ఆత్మయే తీసుకువెళ్తుంది. యుద్ధ మైదానములో మరణించినట్లయితే స్వర్గములోకి వెళ్తారు అని అంటారు, అందుకే సంతోషముగా యుద్ధంలోకి వెళ్తారు. మీ వద్దకు కమాండర్లు, మేజర్లు, సిపాయిలు మొదలైనవారు ఎక్కడెక్కడి నుండో వస్తారు. స్వర్గములోకి ఎలా వెళ్ళగలరు? యుద్ధ మైదానములో మిత్ర-సంబంధీకులు గుర్తుకువస్తారు. అందరూ తిరిగి వెళ్ళాలని ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తారు. స్వయాన్ని ఆత్మగా భావించండి, సోదరులుగా భావించండి, తండ్రిని స్మృతి చేయండి. ఎవరు ఎంతగా పురుషార్థం చేస్తారో, అంతగా ఉన్నత పదవిని పొందుతారు. మేమందరమూ సోదరులము అని వారు అంటారు కానీ దాని అర్థం వారికి తెలియదు, వారికి తండ్రిని గురించే తెలియదు.

మేము నిష్కామ సేవను చేస్తున్నాము, మాకు ఫలము యొక్క కోరిక లేదు అని మనుష్యులు భావిస్తారు. కానీ ఫలమైతే తప్పకుండా లభించనున్నది. నిష్కామ సేవనైతే ఒక్క బాబాయే చేస్తారు. బాబాను ఎంతగా గ్లాని చేసారు అనేది పిల్లలకు తెలుసు. దేవతలను కూడా గ్లాని చేసారు. వాస్తవానికి దేవతలైతే ఎవ్వరినీ హింసించలేరు. ఇక్కడ మీరు డబుల్ అహింసకులుగా అవుతారు, కామ ఖడ్గాన్ని ఉపయోగించేది లేదు, అలాగే క్రోధము చేసేదీ లేదు. క్రోధము కూడా చాలా పెద్ద వికారము. పిల్లలపై ఎంతో క్రోధం చేసాను అని అంటారు. బాబా అర్థం చేయిస్తారు, పిల్లలను ఎప్పుడూ కొట్టకూడదు. వాళ్ళు కూడా సోదరులే, వాళ్ళలో కూడా ఆత్మ ఉంది. ఆత్మ చిన్నగా, పెద్దగా అవ్వదు. అతను కొడుకు కాదు, నీ చిన్న తమ్ముడు అని భావించాలి. ఆత్మగా భావించాలి. చిన్న తమ్ముడిని ఎప్పుడూ కొట్టకూడదు. అందుకే శ్రీకృష్ణుని విషయములో రోలుకు కట్టినట్లుగా చూపిస్తారు. వాస్తవానికి అటువంటి విషయాలేవీ లేవు. ఇవి భిన్న-భిన్న శిక్షణలు. శ్రీకృష్ణుడికి వెన్న దొంగిలించాల్సిన అవసరమేమొచ్చింది? అతను దొంగతనం చేసారు అని తప్పుడు మహిమను చేస్తారు. మీరు - అతను సర్వగుణ సంపన్నుడని, 16 కళల సంపూర్ణుడని యథార్థ మహిమను చేస్తారు. కానీ, ఈ గ్లాని కూడా డ్రామాలో రచింపబడి ఉంది. ఇప్పుడు అందరూ తమోప్రధానముగా అయిపోయారు. తండ్రి వచ్చి సతోప్రధానముగా తయారుచేస్తారు. చదివించేవారు ఆ అనంతమైన తండ్రే. వారి మతముపై నడవవలసి ఉంటుంది. ఇదే అన్నింటికన్నా ఎంతో కష్టమైన సబ్జెక్ట్. మీరు పదవిని కూడా ఎంత ఉన్నతమైనది పొందుతారు. ఒకవేళ ఇది సహజమైనట్లయితే అందరూ ఈ పరీక్షలో నిమగ్నమైపోతారు. ఇందులో ఎంతో శ్రమ ఉంది. దేహాభిమానము వచ్చినట్లయితే వికర్మలు తయారవుతాయి. అందుకే ముట్టుకుంటే ముడుచుకుపోయే మొక్క యొక్క ఉదాహరణ ఉంది. బాబాను స్మృతి చేయడం ద్వారా మీరు లేచి నిలబడతారు. మర్చిపోవడం వల్ల ఏదో ఒక పొరపాటు జరుగుతుంది. పదవి కూడా తగ్గిపోతుంది. శిక్షణనైతే అందరికీ ఇచ్చారు. దానినే తర్వాత గీతగా తయారుచేసారు. గరుడ పురాణములో భయంకరమైన విషయాలను వ్రాసారు, అవి మనుష్యులకు భయం కలిగే విధంగా ఉన్నాయి. రావణ రాజ్యంలో పాపాలు జరుగుతూనే ఉంటాయి ఎందుకంటే ఇది ముళ్ళ అడవి. తండ్రి అంటారు, దృష్టిని కూడా మార్చుకోవాలి. ఎంతోకాలంగా అలవాటు పడి ఉన్నారు, అందుకే శరీరము వైపుకు ప్రేమ వెళ్ళిపోతుంది. వినాశీ వస్తువుపై ప్రేమను ఉంచడంలో లాభమేముంది? అవినాశీ అయినవారిపై ప్రేమను ఉంచడం ద్వారా అది అవినాశీగా అయిపోతుంది. పిల్లలకు ఇదే

డైరెక్షనే ఇవ్వడం జరిగింది - లేస్తూ-కూర్చుంటూ, నడుస్తూ-తిరుగుతూ తండ్రి స్మృతి చేయండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శరీరము వినాశీ, దానిపై ప్రేమను తొలగించి అవినాశీ ఆత్మపై ప్రేమను ఉంచాలి. అవినాశీ తండ్రిని స్మృతి చేయాలి. ఆత్మలు పరస్పరం సోదరులు, నేను సోదరునితో మాట్లాడుతున్నాను - ఈ అభ్యాసమును పక్కా చేసుకోవాలి.

2. విచార సాగర మంథనము చేసి, నోటి నుండి ఎప్పుడూ ఎటువంటి తప్పుడు మాటలు వెలువడని విధముగా మన అవస్థను తయారుచేసుకోవాలి. అడుగడుగులోనూ తమ లెక్కలను చెక్ చేసుకోవాలి.

వరదానము:- నిమిత్త మరియు నిర్మాన భావముతో సేవ చేసే శ్రేష్ఠ సఫలతామూర్త భవ

సేవాధారీ అనగా సదా తండ్రి సమానంగా నిమిత్తము అయ్యేవారు మరియు నిర్మానముగా ఉండేవారు. నిర్మానతయే శ్రేష్ఠ సఫలతకు సాధనము. ఏ సేవలోనైనా సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు నమ్రతా భావమును మరియు నిమిత్త భావమును ధారణ చెయ్యండి, దీని ద్వారా సేవలో సదా ఆనందాన్ని అనుభవము చేస్తారు. సేవలో ఎప్పుడూ అలసట ఉండదు. ఏ సేవ లభించినా కానీ, ఈ రెండు విశేషతలతో సఫలతను పొందుతూ సఫలతా స్వరూపులుగా అవుతారు.

స్లోగన్:- క్షణములో విదేహీగా అయ్యే అభ్యాసము ఉన్నట్లయితే సూర్యవంశములోకి వచ్చేస్తారు.